# తేలుకుట్టిన దొంగలు

చెన్ను సుశీలా రామం

"అమ్మో... నాయనోయ్... దయ్యం, దయ్యం !

తలుపులు భడాలున తెరుచుకుని, ఒక్క వినురులో బైటికొచ్చి వడ్డాడు పెళ్ళికొడుకు శివరావు. వక్కలు వరుచుకుని వడుకోడానికి సిద్ధవడుతున్న బంధువు లంతా అవాక్కైపోయారు.

"ఏవింట్రా ఏం జరిగింది?"

తెవ్పరిల్లిన కొందరు శివం చుట్టూ మూగారు. పిచ్చివాడిలా అలా చూస్తుండిపోయాడు తప్ప, శివం నోరు విప్పడంలేదు. అందర్నీ తప్పించుకుని వచ్చి, కొడుకును ఆ స్థితిలో చూసిన అండాళమ్మ గొల్లుమంది.

"అయ్యో దేవుడా ! ఉన్న ఒక్కగా నొక్క బిడ్డకూ లక్షణంగా పెళ్ళి చేస్తే ముచ్చటగా మూడోరాత్రి గడవకుండానే ఇదేం అఘాయిత్యంరా తండ్రీ? ఏవర్రా కొంద రా గదిలో కెళ్ళి చూడండర్రా ఏం జరిగిందో ! ఏవిటో కోడల్నడిగి తెలునుకోండి."

ఆ మాటలతో కొందరు కదిలారు.

కార్యం గదిలో పెళ్ళికూతురు శివాని బిక్కచచ్చిపోయి ఏడువు ముఖంతో ఓ మూలగా నిలబడుంది.

"ఏం జరిగిందమ్మా? మీ ఆయన ఎందు కలా పిచ్చిచూపులు చూస్తూ, దయ్యమని అరుస్తున్నాడు? ఏం చూసి జడునుకున్నాడు?"

"ఏమోనండి, ఇందాకటివరకు బాగానే ఉన్నారు. ఇప్పుడే ఏం జరిగిందో ఏమో, ఉన్నట్టుండి నిలువుగుడ్లేనుకుని, 'దయ్యం'మని అరుస్తూ తలుపులు తోసుకుని వరుగెత్తారు." శివాని సిగ్గువడుతూ చెప్పింది.

"ఇంకేముంది? ఇది గాలిచేష్ట. నేను అప్పుడే అన్నాను. పెద్దల పేరు చెప్పి ఎవరికైనా బట్టలు పెట్టాలే అంటే, అండాళమ్మ వినలేదు. దీని అత్తగారే ఇదంతా చేస్తూంది. కోడలు తనని నిర్లక్ష్యం చేసిందని, మనవణ్ణి ఏడిపిస్తూంది. ఏవే అండాళూ, తక్షణం ఓ చీర తెప్పించి, మీ అత్త పేరు చెప్పి నాకు కట్టబెట్టు. పిల్లాడు నిక్షేవంగా ఉంటాడు." పెద్దావిడ నలహా ఇచ్చింది.

"చీర తెప్పించే ఉంచాను పిన్నీ ! ఈ హడావుడిలో పేరు చెప్పి పెట్టడం మరిచిపోయాను. ఇదిగో ఇప్పుడే పట్టుకొస్తాను."

అండాళమ్మ కొత్త చీర తెచ్చి, తన అత్తగారి పేరుమీద, పెద్దావిడకు పెట్టి నమస్కరించింది. దేవుడి దగ్గర కుంకుమ తెచ్చి శివరాం నుదుట పెట్టి, వెన్ను తట్టి లేపి కూర్చోబెట్టారు. గ్లాసుడు నీళ్ళు తాగించారు.

"ఒరే శివం, ఇంకేం భయంలేదు నీకు. లేచి గదిలో కెళ్ళు."

బిక్కముఖం పెట్టుక్కూర్చున్న శివం ఉలిక్కిపడ్డాడు.

"అమ్మా నేను దాని దగ్గర కెళ్ళనే ! దాన్ని చూస్తేనే నాకు గుండె దడగా ఉంటుంది. అచ్చం మన పోలేరమ్మ గుడిలో ఉన్న విగ్రహం మాదిరిగా కనిపిస్తూంది నాకు. అనలు, నేను కాబట్టి దా న్నలాంటి అకారంలో చూసి, బ్రతికున్నాను గాని, మరొకళ్ళైతే అక్కడే గుండాగి చచ్చి ఉందురు."

"ఛఛా ! శుభమా అని పెళ్ళి జరిగిన ఇంట్లో ఏవిట్రా అశుభం మాటలు? ఇందాకటి వరిస్థితి వేరు. ఇప్పుడు నీకేం భయంలేదు. లక్షణమైన బంగారంలాంటి భార్య దొరికింది నీకు. ఇక దయ్యం, భూతం అంటూ వరుగులెట్టుకుని రాకు. బావుండదు. ఆ పిల్ల మనను కష్టపెట్టుకుంటుంది. లే...లేచి వెళ్ళు నాయనా !" అండాళమ్మ కొడుక్కి నచ్చచెప్పి బ్రతిమాలి బామాలి గదిలోకి వంపించింది.

గదిలోంచి ఇదంతా వింటున్న శివాని, నిలువునా నీరైపోయింది. ఆమె మనను అవమానంతో దహించుకుపోతూంది. మనుమలు కొత్త, వాతావరణం కొత్త. ఏమనడానికీ నోరు రాక, సిగ్గు భయాలతో నంకోచంగా ఉండిపోయింది.

ఎక్కడి వాళ్ళక్కడ కొంచెం స్తిమితవడుతూన్నంతలో, తిరిగి శివరాం అరుస్తూ మునువటి కంటే వేగంగా వరుగెత్తుకొచ్చి వడ్డాడు.

"అమ్మా ! నన్ను దాని దగ్గరికి వంపించకండే ! ఈసారి అది నా పీక నులమబోయింది. నీకు దణ్ణం పెడతాను. అది నా ప్రాణాలు తీసేలా ఉంది. న న్నిలా బ్రతకనీయండి." మనిషి నిలువెల్లా వణికిపోతున్నాడు.

అండాళమ్మ కొడుకుని వట్టుకుని శోకాలు మొదలెట్టింది.

"ఒక్కగానొక్క బిడ్డ నాకు. వాడి బ్రతుకు నవ్వులపాలు చేస్తున్నావా భగవంతుడా ! నేను నా బిడ్డ ఎవ్వరికీ ఏ అవకారం తలపెట్టలేదే. ఏవిటి మా కీ వరీక్ష? ఏ చువ్వనాతి కళ్ళు నా బిడ్డమీద వడ్డాయో !" అంటూ.

"అండాళమ్మా ఊరుకో. ఏవిటి నీ చాదస్తం మాటలు? ఇలాంటివి ఎక్కడైనా నర్వసాధారణంగా జరుగుతుంటాయి. ఈ మాత్రానికే ఇలా బేజారైపోతే ఎలా? ఒరేయ్ రంగన్నా తక్షణం ను వ్వెళ్ళి భూతవైద్యుడు భైరవయ్యని వెంటబెట్టుకుని రారా ! తెల్లారేవరకూ ఆగితే పిల్ల నావహించిన దయ్యం పారిపోతుంది. తిరిగి రాత్రి కొచ్చి నానాహింసా పెడుతుంది. వెళ్ళు... ఇంకా ఇక్కడే నిలబడ్డావేం?"

ఒక రిలా పురమాయించగానే రంగన్న వడుతూ లేస్తూ వరుగెత్తా డు.

శివానికి గుండె గొంతులో కొచ్చింది. కొత్త పెళ్ళికూతురి నన్న మాట మరిచిపోయి, గది విడిచి గబగబా బయటికొచ్చింది.

"ఇదిగో చూడండి నా కే దయ్యమూ అవహించలేదు. అలాంటి దేదైనా ఉంటే మీ అబ్బాయినే ఆవహించి ఉంటుంది. అవనరమైతే భూతవైద్యుడికి అతన్ని చూపించండి. ఈ రెండు రోజులుగా లేనిది ఈ రోజు నేను దయ్యంలా కనిపిస్తున్నానా అతని కళ్ళకు? అలాగైతే ఆ లోపం అతనిలోనే ఉంది. అంతేగాని నేను ఛస్తే చూపించుకోను." ఆమె మాటలకు అంతా కలవరపడ్డారు.

"చూశారా, చూశారా? ఇదంతా అ దయ్యం వనే. తన నెక్కడ వట్టేస్తామో అని ఎలా మాట్లాడుతుందో చూడండి. మామూలుగా ఉంటే భయం దేనికి? చూడండర్రా ఎలా గుడ్లు మిటకరించి చూస్తుందో? ఒసేవ్ నువ్వెవత్తివో గానీ, నీ అంతు చూడందే వదలం ! మా ఊళ్ళో భైరవయ్య నీ దుమ్ము దులువుతా డు. కంగారువడకు. నీ అమ్మ కడుపు కాల ! ఎవరూ దొరకలేదటే నీకు? ఈ కొత్త పెళ్ళికూతురే కావలసి వచ్చిందా?"

"అదిగో మాటల్లోనే వస్తున్నాడు భైరవయ్య... రా బాబూరా ! అయ్యో అలా చూడండి. అది గదిలోకి దూరి తలువు వేనుకోబోతూంది. వెళ్ళండర్రా... దాన్ని వట్టుకుని బయటి కీడ్చుకురండి "

నలుగురు మగాళ్ళు వెళ్ళి బలవంతంగా శివానిని ఈడ్చుకొచ్చి మఠం వేనుక్కూర్చున్న భైరవయ్య ఎదుట వడేశారు.

అతని వాలకం చూసిన శివాని పైప్రాణాలు పైనే పోయాయి. నుదుట విభూతిరేఖలతో, పొడవాటి గెడ్డం మీసాలతో, అట్టల కింద కట్టి జడ లల్లిన జుత్తుతో, చింతనిప్పుల్లాంటి కళ్ళతో, నిలువెత్తు విగ్రహంతో, మెడలో రుద్రాక్షలతో, ఒక చేతిలో ఎముక, మరో చేతిలో పుర్రెతో ఉన్న భైరవయ్యను చూస్తే ఎలాంటి వారికైనా క్షణకాలం గుండె జల్లుమనక తవ్పదు.

క్షణంలో నరంజామా అంతా నమకూర్చుకున్నాడు భైరవయ్య. కణకణ మండుతున్న నిప్పుల్లో గుగ్గిలం చల్లాడు. గదంతా దట్టమైన పొగ అల్లుకుంది.

"హ్రాం...హ్రీం...ఫట్..." అంటూ ఏవో మంత్రాలు చదువుతూ పైకి లేచి, ఓ చేత్తో శివాని జడ దొరకబుచ్చుకుని, మరో చేత్తో వేవమండలతో బాదుతూ..."ఊఁ...వలకవే, ఎవరు నువ్వు? చెబుతావా లేదా? ఏం ఆశించి ఈ పిల్లమీద వాలావు? చెబుతావా లేదా?" అంత కంతకూ రెచ్చిపోతూ, శివాని జుత్తు గుంజేస్తూ త నిష్టం వచ్చినట్టుగా కొడుతూ రెచ్చిపోతూ




చిందులాడేస్తున్నారు భైరవయ్య.

దెబ్బల కోర్వలేని శివాని గగ్గోలు పెట్టేస్తుంది. "నాకేం తెలీదు. నన్నే దయ్యమూ ఆవహించలేదు, నన్నొదలండి, నేను మా అమ్మగారింటికి పోతాను. మీకు దణ్ణం పెడతాను."

ఆమె రోదన అక్కడి మూర్ఖజనాల చెవులకి సోకలేదు. శివాని ప్రవర్తనను మరోలా అన్వయించుకుని, భైరవయ్యతో బాటు, మిగిలిన వాళ్ళు కూడా రెచ్చిపోతున్నారు.

"ఇది మామూలు దయ్యం కాదు. కాని, ఎలాంటి శిఖండి జాతినైనా లొంగదీసి వదిలించే పూచీ నాది. దీని ఆటలు నా దగ్గర సాగనివ్వను. వెళ్ళండి. వెళ్ళి రెండు గరిటెలు పట్టుకురండి. ఎర్రగా కాల్చి వాత లేస్తుంటే ఇదేవిటి, దీని తల్లో జేజమ్మే దిగి వస్తుంది !"

భైరవయ్య ఆజ్ఞానుసారం రెండు గరిటెలు తెచ్చి ఎర్రగా కాల్చి, శివాని పువ్వులాంటి శరీరంమీద వాత లెయ్యసాగారు. ఏడ్చి ఏడ్చి సొమ్మసిల్లి పడిపోయింది శివాని. మనిషి స్పృహలో లేనప్పుడు తన మంత్రాలేం పని

చెయ్యవనీ, తెల్లారి వస్తాననీ చెప్పి వెళ్ళిపోయాడు భైరవయ్య.

ఎవరి ద్వారానో విషయం విన్న శివాని అన్నగారు ప్రతాప్ పరుగెత్తుకొచ్చాడు. అన్నగార్ని చూస్తూనే వచ్చి అతన్ని చుట్టుకుపోయి బావురుమంది శివాని. చెల్లెల్ని చూసిన ప్రతాప్ గుండె చెరువైపోయింది. ఒళ్ళంతా ఎర్రటి వాతలు తేలి ఉన్నాయి. మనిషి నీరసించి నగమైపోయింది. ప్రతాప్‌లో కోపం ఉవ్వెత్తున లేచింది.

"మీ రసలు మనుషులా పశువులా? ఏవిటిదంతా? నా చెల్లెల్ని ఒంటిదాన్ని చేసి ఇంత హింస పెడతారా? మీకు బుద్ధీ, జ్ఞానం ఉన్నాయా?"

"ఏవిటయ్యా నువ్వు మాట్లాడేది? కుర్రతనం నీకేం తెలీదు. నీ చెల్లెలుమీద మా కెవరికైనా కోపం, పగ ఉండి ఇలా చేశా మనుకున్నావా? ఆ పిల్లని దయ్యం ఆవహించింది. దాన్ని వదిలించి ఆమె కాపురాన్ని నిలబెడదామని, మేమంతా నడుంకట్టుకుని ఇంత కష్టపడుతూంటే, మమ్మల్ని మనుషులా, పశువులా అని తిడుతున్నావా?"

"చాల్లే నోర్ముయ్యండి ! ఛి ఛీ ! మీలాంటి వాళ్ళతో మాట్లాడటమే పొరబాటు. చెల్లాయ్, పద వెళ్దాం. ఏదీ నీ సూట్‌కేస్ ఎక్కడుంది?" ప్రతాప్ సూట్‌కేస్ పట్టుకుని, చెల్లెల్ని తీసుకుని బయల్దేరాడు.

ఇంతలో ఆండాళమ్మ అడ్డుకుంది..."బాబూ ఏవిటి నువ్వు చేస్తున్న పని? నీ చెల్లి సంసారాన్ని కూలదోస్తావా? ఈ రోజు ఎలాగైనా దయ్యాన్ని వదలగొడతా నన్నాడు భైరవయ్య. అమ్మాయిని ఏం ఆవహించకుండానే అబ్బాయికి దయ్యంలా కనిపిస్తుందా? కోడలి ఒంటిమీద దెబ్బలూ, వాతలూ తాత్కాలికమే. నాలుగు రోజుల్లో తగ్గిపోతాయి. ఇప్పుడే ఈ దయ్యాన్ని వదిలించకపోతే అది ఏకుమేకై, మీ చెల్లి నలా అంటిపెట్టుకు నుండిపోతుంది. అలాంటి దానితో నా కొడు కెలా కాపురం చేస్తాడు? నా మాట విని కోడల్ని వదిలివెళ్ళు. లేకుంటే ఇప్పటివరకు చేసిన భూతవైద్య మంతా వృథా అయిపోతుంది."

పళ్ళు పటపటలాడించాడు ప్రతాప్. "చూడండి ఆండాళమ్మగారూ ! పల్లెటూరి జనమంటే ఏమో అనుకున్నాను గాని, మరీ ఇంత మూర్ఖత్వంతో ఉంటారనుకోలేదు. దయ్యం ఆవహించింది నా చెల్లికి కాదు మీ కొడుక్కి. ముందు అతడికి ఆ వైద్యం చేయించండి. తరువాత ఓపికుంటే మీరంతా చేయించుకోండి. మీకు పట్టిన దయ్యాల్ని వదిలించుకుంటే గాని, నా చెల్లి ఈ ఇంట్లో అడుగు పెట్టదు" చెల్లెల్ని తీసుకుని చరచరా వెళ్ళిపోయాడు ప్రతాప్.

** ** **

"ఒరే ప్రతాప్ ! వియ్యపురాలు ఉత్తరం రాసిందిరా. కోడల్ని వెంటనే పంపించమని, భూతవైద్యం చేయించాలట. లేకుంటే వాళ్ళబ్బాయికి వేరే పెళ్ళి చేస్తుందట." ప్రతాప్ తండ్రి వరంధామయ్య ఉత్తరం కొడుకు చేతి కిస్తూ చెప్పాడు.

"నాన్నా వాళ్ళ సంగతి మీకు తెలీదు. వాళ్ళు రాక్షసులు. చెల్లి నక్కడికి పంపామా, ప్రాణాలతో ఉండనివ్వరు. ఇక అలాంటి వాళ్ళతో సంబంధం తెంచుకోవడమే మంచిది. మన మిచ్చిన కట్నకానుకలు తిరిగి తెచ్చేసుకుందాం. విడాకుల నోటీసు ఇద్దాం" ఆవేశంగా అన్నాడు ప్రతాప్.

కొడుకు మాటలకు తత్తర పడ్డాడు వరంధామయ్య. "బాబూ ప్రతాప్ ! నీది ఉడుకురక్తం. ఆవేశం ఎక్కువా, ఆలోచన తక్కువా. వాళ్ళతో తెగతెంపులు చేసుకుంటే నీ చెల్లికి ఈ జన్మకి మళ్ళి పెళ్ళి చెయ్యగలవా? అలాంటి పని చేసి మనం నలుగురిలో తలెత్తుకు తిరగగలమా?"

"నాన్నా ఏవిటి మీ రనేది? ఒళ్ళంతా వాతలు పెట్టి వేపమండలతో చావగొట్టి మూర్ఖంగా ప్రవర్తిస్తున్న ఆ పశువుల మధ్యకు చెల్లిని పంపడమా? ఆనాటి దాని పరిస్థితి కంటితో చూసి కూడా మీరిలా ఎలా మాట్లాడగలుగుతున్నారు? నా కంఠంలో ప్రాణం ఉండగా దా న్నక్కడకు పంపించను. అంతేకాదు, సంవత్సరం తిరిగేసరికల్లా మంచి సంబంధం వెతికి చేస్తాను."

లోపలి నుంచి ఇదంతా వింటున్న శివాని మాన్పడిపోయింది.

కొడుకు పట్టుదల తెలిసిన వరంధామయ్య ఇంక అతనికి ఎదురు మాట్లాడలేకపోయాడు.

"సరే, నీ ఇష్టప్రకారమే కానియ్యి. ఏ తండ్రయినా కూతురు సుఖపడాలనే కోరుకుంటాడు. కాకపోతే, ఒకసారి దానికి పెళ్ళి చెయ్యడానికే ఎంతో అప్పు చెయ్యాల్సి వచ్చింది. ఒకసారి పెళ్ళైనదాన్ని తిరిగి పెళ్ళాడే సంస్కారవంతుణ్ణి వెతికి తెచ్చే ధైర్యం నీకుంటే సరే ! ఈ గొడవ కోర్టుల దాకా వెళ్ళి నలుగురి నోళ్ళలో పడటం, మన పరువు బజారున పడటం నా కిష్టంలేదు. మధ్యవర్తి ఉండనే ఉన్నాడు కదా ! ఆఖరి ప్రయత్నంగా అతన్ని వాళ్ళ దగ్గరకు పంపించి పరిస్థితి చక్కబెట్టడానికి ప్రయత్నించు."

"అలాగే నాన్నా ! ఏ పనైనా నేను అంత ఆలోచన లేకుండా నిర్ణయం తీసుకోను. ఆ రోజు చెల్లిని సరాసరి పోలీసు స్టేషన్‌కి తీసుకెళ్ళి వాళ్ళమీద కేసు బనాయించేవాడినే. కాని మీ గురించి మానేశాను. లేకుంటే ఆ తల్లీ కొడుకులు ఈపాటికి కటకటాలు లెక్కబెడుతూ ఉందురు. ఈ విషయంలో మీరేం బెంగపెట్టుకోవద్దు. సాధ్యమైనంతవరకు మన పరువు మర్యాదలకు భంగం వాటిల్లకుండా చూసే బాధ్యత నాది. సరేనా?" తండ్రికి నచ్చచెప్పాడు ప్రతాప్.

ఆండాళమ్మ దగ్గర కెళ్ళి వచ్చిన మధ్యవర్తి చెప్పిన మాటలు విని, వరంధామయ్య నీరుగారిపోయ్యాడు. కట్నం రూపంలో తీసుకున్న సొమ్ము పూర్తిగా ఖర్చైపోయిందని, ఇవ్వడానికి తమదగ్గర పైసా కూడా లేదని, పంపితే పిల్లని కాపురానికి పంపించమని, లేకుంటే ఇష్టం వచ్చినట్లు చేసుకోమనీ తెగేసి చెప్పిందట ఆండాళమ్మ.

ఆ రాత్రంతా ఫ్రెండ్సుతో ఆలోచించి ఓ పథకం నిర్ణయించాడు ప్రతాప్.

ఒక రోజు వరంధామయ్య పనిమీద పొరుగూరి కెళ్ళాడు.

"చెల్లాయ్, నాన్న ఊళ్ళో లేరు. నేను ఓ ఆలోచన చేసి, శివరాంని నిన్ను తీసుకెళ్ళడానికి రావలసిందిగా రామంతో కబురు పెట్టాను. అత న్నెలా దారిలోకి తీసుకురావాలో నాకు తెలుసు. ఇక్కడేం జరిగినా నువ్వెలాంటి అభ్యంతరం చెప్పకూడదు. తెలిసిందా?"


అన్నగారి మాటలకు మతిపోయినట్లైంది శివానికి.

"అంటే ఏం చేస్తా వన్నయ్యా? నా కెందుకో భయంగా ఉంది. ఆనక ఏదైనా గొడవ జరిగితే నాన్నకి చాలా కోపం వచ్చేస్తుంది" భయంగా అంది శివాని.

"నో నో ! ఏ గొడవా జరగదు. నువ్వనవసరంగా కంగారు పడకు. నాన్నకు కోపం వచ్చే పనేమీ చెయ్యను. సరేనా? మరో గంటలో రామం, శివరాంని వెంటబెట్టుకొస్తాడు. అదిగో సత్యం, గోవిందు వస్తున్నారు. చెల్లాయ్ ! మా ముగ్గురికీ కొంచెం టీ చేసి తెచ్చిపెట్టు." చెల్లెల్ని లోనికి పంపించాడు ప్రతాప్.

సత్యం, గోవిందు లోనికి రాగానే, వాళ్ళు వేసుకున్న ప్లాను ప్రకారం అన్నీ సిద్ధం చేసుకుని రెడీగా ఉన్నారు. అరగంట గడిచేసరి కల్లా శివరాంని తీసుకుని రామం వచ్చాడు.

ఎదురెళ్ళాడు ప్రతాప్. "రండి బావగారూ రండి ! ఇలా కూర్చోండి. ఒరే సత్యం, లోని కెళ్ళి చెల్లాయి నడిగి టీ తీసుకురారా. బావగారూ, ఏదో తొందరపాటులో ఆ రోజు మా చెల్లాయికి పూర్తిగా వైద్యం జరక్కుండానే, దాన్ని నా వెంట



బెట్టుకొచ్చేశానా? అప్పటి నుంచి మా నాన్న ఊరికే చివాట్లు పెడుతూనే ఉన్నాడు. 'పెళ్ళంటే నూరేళ్ళ పంట. ఆ భార్యా భర్తల్ని విడదీయడానికి నువ్వెవడివి? వెంటనే శివానిని తీసుకెళ్ళి అత్తవారింట్లో దిగబెట్టి ర'మ్మని గొడవ. నాకూ అదే మంచి దనిపించింది. ఈ రోజు మంచిది. చెల్లాయిని తీసుకుని మీ దగ్గరకు ప్రయాణమవుదా మనుకుంటున్నాను. ఇంతలో, నిన్న ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన భూత ప్రేత, పిశాచాల్ని క్షణంలో పసిగట్టి, చిటికెలో వదలగొట్టే చండప్రచండ, మార్తాండ అఖండుడనే భూతవైద్యు డొకాయన దుబాయ్ నుంచి వచ్చాడట. నా ఫ్రెండు సత్యం చెబితే మా చెల్లాయిని తీసుకెళ్ళి అతగాడికి చూపించాను. ఆమెలో ఏ దోషమూ లేదట. ఆమెను ఏ భూత ప్రేత పిశాచమూ ఆవహించలేదట. ఒకవేళ మీ ఊరి భూతవైద్యుడు మా చెల్లెలు విషయంలో పొరబడి ఉంటాడేమో !

"ఏదన్నా లోపం ఉంటే మీలోనే ఉందేమో, మిమ్మల్నోకసారి చూస్తా నంటేనూ... మిమ్మల్ని పిలిపించాను. ఆయన తిరిగి సాయంత్రం దుబాయ్ వెళ్ళిపోతున్నారు. ఆయన మిమ్మల్ని చూడగానే మీరు మా చెల్లెల్ని తీసుకుని వెళ్ళిపోదురు గాని, ఆలస్యం ఏం లేదు. మీ రొచ్చేముందే ఆయన్ని తీసుకొచ్చి లోపల కూర్చోబెట్టాము. ఒరే సత్యం, ఆ భూతవైద్య శిఖామణిగార్ని తీసుకురారా !" అన్నాడు నవ్వుతూ.

బావమరిది మాటలు విన్న శివరాంకి పాలమారినట్లైంది. తాగుతున్న టీ యాసిడ్‌లా అనిపించి గొంతు కాలిపోతున్నట్లుగా ఉండి, లోనికి దిగడంలేదు. ఏ మనడానికీ నోరు రాక వెర్రిచూపులు చూడసాగాడు. ఇంతలో లోపలి నుంచి ఒడ్డూ, పొడుగూ ఉన్న గోవిందు మాంత్రికుడి గెటప్‌లో బయటి కొచ్చి, హాలు మధ్యగా మఠం వేసుక్కూర్చున్నాడు. అన్నీ ముందుగానే సిద్ధం చేసుకుని ఉంచుకున్న మూలాన్న నిమిషాల్లో సరంజామా అంతా తెచ్చిపెట్టా రక్కడ. శివరాంని బలవంతంగానే తీసుకొచ్చి కూర్చోబెట్టా రక్కడ.

"ఊ...హ్రాం హ్రీం ఫట్ ! అం ఫట్ ! అంతా ఇతనిలోనే ఉంది. ఈ పురుషుణ్ణి ఆవహించిన మోహినీ పిశాచం సామాన్యమైంది గాదు. అది బ్రతికుండగా ఈ మన్మథుణ్ణి మోహించింది. అది ఫలించకముందే దానికి నూకలు చెల్లి పై కెళ్ళిపోయింది. ఇదిగో ఇప్పుడు ఇతగాడు పెళ్ళి చేసుకునేసరికి ఇతన్ని సవ్యంగా కాపురం చేసుకోనివ్వకుండా ఆటంకం పెడుతూంది. అది ఎవ్వరికీ లొంగేఘటం కాదు. చాలా మొనగత్తె. అందుకే ఆ భైరవయ్యను బోల్తా కొట్టించి, అమ్మాయినే దయ్యం ఆవహించినట్లు భ్రమింపజేసింది. కాని, నేను దుబాయ్‌లో దీని తాతల్లాంటి మొండి భూత ప్రేత, పిశాచాల్ని వేలకొద్దీ వదలగొట్టి సీసాల్లో పెట్టి సీలువేసి, భూస్థాపితం చేశాను. ఇదో లెక్కా? జై భేతాళా..." అంటూ గుప్పెళ్ళ కొద్దీ గుగ్గిలం తీసుకుని కణకణ మండే నిప్పుల్లో కొట్టాడు. దాంట్లో కొంచెం కారం కూడా చల్లాడు. ఆ పొగంతా శివరాంకి పట్టేట్టు అతన్ని పట్టుకుని ముఖం ముందుకు వంచారు. పొగ, కారంగొట్టు శివరాం ముక్కుంటా, నోటంటా గొంతులో కెళ్ళిపోయి, ఉక్కిరిబిక్కిరైపోయాడు.

తరువాత యథావిధిగా శివానికి అతవారింట్లో జరిగిన సత్కారమంతా శివరాంకి జరిపించసాగారు. ఆ దెబ్బలకూ, వాతలకూ తారెత్తిపోయిన శివరాం ప్రతాప్ కాళ్ళమీద పడిపోయాడు. "ప్రతాప్ నన్ను రక్షించు !" అంటూ.

"అలాగే. అయితే ఒక్క షరతు. నీ నోటినుంచి నిజం రావాలి. తెల్సిందా? ఏమాత్రం అబద్ధం చెప్పినా, ని న్నీ పరిస్థితిలోనే రేపటివరకు ఉంచుతాము. నా చెల్లెలు నీకు దయ్యంలా కనిపిస్తుందా? అలా ఎందుకు నాటక మాడావు?" అడిగాడు ప్రతాప్.

ఇక అబద్ధమాడితే ఆ రోజుతో తన ఆయువు మూడటం ఖాయమని తెలిసిన శివరాం అంతా నిజమే చెప్పాడు.

"ప్రతాప్, నీ చెల్లెలు దయ్యంలా కనిపించడం అదీ వట్టి మాట. మా అమ్మా నేనూ కలిసి ఆడిన నాటకం. భూతవైద్యుడితో కూడా ముందుగానే మాట్లాడి, వాడికి డబ్బు ముట్టజెప్పి అలా నాటకమాడించాము. దానికి భయపడిపోయి నీ చెల్లెలు ఇక మా గడప తొక్కదనీ, తరువాత ఎక్కువ కట్నం తీసుకుని మరో పెళ్ళి చేసుకోవచ్చుననీ మా ప్లాను. మీరు ఊరుకుంటారనీ, పరువుకోసం పీథిన పడరనీ, మీ నాన్నగారి సంగతీ, మీ కుటుంబం సంగతీ తెలుసుకుని, మా అమ్మ మీ సంబంధం చేసింది నాకు."

గుమ్మం వెనక నిలబడి వింటున్న శివానికి మతిపోయినట్లైంది. ఆమె మనసు సిగ్గు, అవమానాలతో భగ్గుమంది. భర్తంటే ఆమెకు అసహ్యం ముంచుకొచ్చింది. అంతా విన్న మిగిలినవాళ్ళు స్తబ్ధులైపోయారు.

"ఛీ ఛీ ! నువ్వూ ఓ మగాడివేనా? మీ అమ్మ అంటే చదువు సంస్కారం లేనిది. కాని నువ్వు చదువుకున్నావు. భావిభారత పౌరుల్ని క్రమశిక్షణతో తీర్చిదిద్దవలసిన బాధ్యతాయుతమైన ఉద్యోగం చేస్తూ కూడా, ఇలాంటి నీతిబాహ్యమైన పనులు చేస్తావా? నా తండ్రి ప్రాణం కంటే పరువు మర్యాదల్ని మిన్నగా కాపాడుకుంటాడు. అలాంటి మా కుటుంబంలోకి నువ్వు రావడం మా దురదృష్టం. సర్లే జరిగిందేదో జరిగిపోయింది. నా చెల్లెల్ని తీసుకెళ్ళి సవ్యంగా కాపురం చేసుకుంటావా లేదా?" అడిగాడు ప్రతాప్.

## పెళ్ళికి

సుబ్బారావు: సార్! నా కో పది రోజులు సెలవు కావాలి.

మేనేజర్: ఎందుకు?

సుబ్బారావు: నాలుగు రోజుల్లో నాకు పెళ్ళి సార్.

మేనేజర్: నీ పెళ్ళికి నువ్వు వెళ్ళక తప్పదంటావా?

కూనంపూడి సూర్యనారాయణ

## ఎక్కడికి ?

"ఈచెట్టు కింద ఉండే జ్యోతిష్కుడు ఎక్కడికెళ్ళాడు ?"

"తన 'వారఫలం' చూసుకోడానికి పత్రిక కోసం వెళ్ళాడు."

పి.వి. సుబ్బారాయుడు

శివాని అప్పటికే ఓ స్థిరనిశ్చయాని కొచ్చి గుమ్మందాటి బైటికొచ్చింది. "అన్నయ్యా ! నువ్వు నన్ను అతని కూడా వెళ్ళమన్నా అతను నన్ను తన కూడా తీసుకెళ్తానన్నా నేను అతని వెంట వెళ్ళడానికి సిద్ధంగా లేనన్నయ్యా ! నాకూ ఆత్మాభిమానం ఉంది. దాన్ని చంపుకుని డబ్బుకోసం కట్టుకున్నదాన్ని వదులుకునే కుటిలుడిని నేను ఇక గౌరవించలేను. అతని భార్యగా బ్రతకలేను. అన్నయ్యా ఇక నువ్వేం చెప్పినా వినను. నీకు భారంగా ఉంటా ననుకోకు. నేనూ చదువుకున్నాను. బ్రతుకుతెరువు చూసుకోగలను" అంది రోషంగా.

"చెల్లాయ్ !" చెల్లెల్ని దిగ్భ్రాంతిగా చూస్తూ పిలిచాడు ప్రతాప్. "ఎంత మాటన్నావమ్మా. నువ్వు ఎప్పటికీ నాకు భారం కాదు. నాన్నగారి గురించి ఇంతవరకు ఆలోచించాను. కాని ఆయనకు నేను నచ్చచెబుతాను. నీ ఇష్టానికి వ్యతిరేకంగా ఎప్పుడూ ఏదీ చెయ్యను. నీ ఇష్టప్రకారమే కానియ్యి. శివరాం, విన్నావుగా నా చెల్లెలి మాటలు ! విడాకులకు నోటీసు పంపిస్తాను. ఈలోపు నువ్వు మా దగ్గర తీసుకున్న కట్నం బాపతు సొమ్ము మాకు వెంటనే అప్పజెప్పితే మర్యాదగా ఉంటుంది."

శివాని మాటలకు లోలోన ఎంతగానో సంతోషిస్తున్న శివరాం, ప్రతాప్ మాటలకు తత్తరపడ్డాడు. ఏ డబ్బుకోసమైతే అన్ని పాట్లు పడ్డాడో ఆ డబ్బు దక్కదనుకునేసరికి కొంత కొమ్ముమీంచి అగాధంలోకి జారిపడ్డట్లైంది అతనికి. కాని, డబ్బు ఇవ్వనంటే తన సక్కడే సమాధి చేసేస్తారని, చచ్చినట్లు ఒప్పుకుని బ్రతుకుజీవుడా అని బైటపడ్డాడు. వెంటనే ప్రతాప్ శివారం దగ్గర నుంచి డబ్బు వసూలు చేశాడు, చెల్లెలికి విడాకులు ఇప్పించాడు.

** ** **

ఎక్కడో బాగా కట్నం ఇచ్చే సంబంధం ఉందని విన్న ఆండాళమ్మ వెంటనే వెళ్ళి అన్నీ కుదుర్చుకుని, తన కొడుక్కి తిరిగి పెళ్ళి జరిపించేసింది.

"ఒరే అబ్బాయ్, నేను చెప్పిన ప్రకారం భూతవైద్యుడు భైరవయ్యకు మనం కబురు పంపగానే రమ్మని చెప్పివచ్చావు కదా ! ఈ రాత్రికే నీ పెళ్ళానికి వైద్యం జరగాలి. తెల్లారేసరికల్లా అది తారెత్తిపోయి పుట్టింటికి పారిపోవాలి తెలిసిందా? ఆ... అన్నట్టు కట్నం డబ్బు నీ గదిలో బీరువాలో దాచావు కదా ! రేపు పట్టుకెళ్ళి ఆ డబ్బంతా బేంక్‌లో వేసిరా. తెలిసిందా? అదిగో ఎవరో ఇటే వస్తున్నారు నువ్వెళ్ళు" కొడుకుతో రహస్యంగా మాట్లాడి అక్కడి నుంచి తప్పుకుంది ఆండాళమ్మ.

ఆ రాత్రి అంతా పథకం ప్రకారం శివరాం భార్యను చూసి జడుసుకుని, గదిలోంచి బయటికి పరుగెత్తుకురావడం, ఎవరో వెళ్ళి భైరవయ్యను పిలుచుకురావడం జరిగాయి. యథావిధిగా భైరవయ్య నిప్పులమీద గుగ్గిలం చల్లాడు. అందులో కలిపిన మత్తుమందువల్ల ఇంట్లోని వారంతా ఇరవై నిమిషాలవరకూ మత్తులో పడిపోయి నేలకొరిగారు. భైరవయ్యకూ, కొత్త పెళ్ళికూతురికీ ఎప్పటినుంచో సంబంధం ఉండటంవల్ల వాళ్ళిద్దరూ ముందుగానే వేసుకున్న ప్లాను ప్రకారం, మూడో కంటికి తెలీకుండా ఇంట్లో దాచిన కట్నం డబ్బు, నగానట్రా, ఇల్లంతా ఊడ్చి మూటగట్టుకుని ఊరుదాటిపోయారు. ★